# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





సబ్ ఎడిటర్: మహేష్ యాదవ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 199 మంగళవారం 10-12-2024 పేజీలు : 8 వెల-6





## రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన సీఎం

**ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు**

**టీడీపీ నుంచి బీద మస్తాన్ రావు, సాన సతీశ్...**

**బీజేపీ నుంచి కృష?య్యకు చాన్స్**

**డిసెంబరు 20న పోలింగ్**

ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, కూటమి నేడు అభ్యర్థులను ప్రకటించింది. టీడీపీ నుంచి బీద మస్తాన్ రావు, సాన సతీశ్... బీజేపీ నుంచి ఆర్.క ృష?య్య రాజ్యసభకు పోటీ చేస్తారని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటన విడుదల చేశారు.

మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.క ృష?య్య వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ ఉప ఎన్నికలు వచ్చాయి. డిసెంబరు 20న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజున ఓట్ల లెక్కింపు చేపడతారు.

## బంగ్లాదేశ్ నేతల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మమతా బెనర్జీ

విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులు లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక కేంద్రం ఏ నిర?యం తీసుకున్నా బెంగాల్ కట్టుబడి ఉంటుందని వ్యాఖ్య రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్న మమత


2లో





## పవన్ కల్యాణ్ ను చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్

## పోలీసులను అలర్ట్ చేసిన హోంమంత్రి


**పవన్ కార్యాలయానికి బెదిరింపు కాల్స్**

**పవన్ కు, పోలీసులకు తెలియజేసిన కార్యాలయ సిబ్బంది**

**పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చిన హోంమంత్రి అనిత**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను చంపేస్తామంటూ ఇవాళ ఆయన కార్యాలయానికి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. అంతేకాదు, పవన్ ను ఉద్దేశించి అభ్యంతరకర రీతిలో ఆ వ్యక్తి సందేశం కూడా పంపినట్టు తెలిసింది. ఈ బెదిరింపు కాల్స్ వ్యవహారాన్ని డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది పవన్ కల్యాణ్, పోలీసుల ద ృష్టికి తీసుకెళ్లారు.

పవన్ కార్యాలయానికి బెదిరింపు కాల్స్ రావడం పట్ల హోం మంత్రి అనిత స్పందించారు. ఈ వ్యవహారంపై ఆరా తీశారు. వెంటనే పోలీసు ఉన్నతాధి కారులను అప్రమత్తం చేశారు. వారితో మాట్లాడిన అనిత, వెంటనే నింది తులను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. హోంమంత్రి ఆదేశాల నేపథ్యంలో, పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు.




2లో


## నాగబాబుకు మంత్రి పదవి చంద్రబాబు కీలక నిర్ణయం

రాష్ట్ర మంత్రివర్గంలో నాగబాబుకు చోటిచ్చిన చంద్రబాబు అధికారికంగా ప్రకటన విడుదల దాంతో నాలుగుకు పెరిగిన జనసేన మంత్రుల సంఖ్య






...ప్రభుత్వ నిబంధనలను గాలి వదిలేసి ఇష్టానుసారంగా స్కంద వెంచర్ల నెలకొల్పి భారీగా అమాయక ప్రజలను మోసం చేస్తూ కోట్లకు పరిగెడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కర్నూల్ నగరానికి కూత వేటు దూరంలో స్కంద వెంచర్లను రియల్ దారులు నెలకొల్పి అగ్రికల్చర్ ల్యాండ్ ను నాన్ అగ్రికల్చర్ కూడా మార్చకుండా రైతుల నుండే నేరుగా కొనుగోలుదారులకు స్థలాలను ప్లాట్లను కట్టబెట్టి

కర్నూలు నంది పత్రిక..


2లో


**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న రియల్ వ్యాపారులు**

**- అమాయక ప్రజలకు వలవేస్తున్న రియల్ దందా**

**- మామూళ్ల మత్తులో అధికారులు-**

## నిబంధనలకు విరుద్ధంగా స్కంద వెంచర్లు




## విశాఖ డెయిరీకి అవినీతి మరక!

**నాలుగు దశాబ్దాల చరిత్ర.. ఎందరో కార్మికులకు ఆపన్నహస్తం.. ఎందరో రైతులకు అభయహస్తం విశాఖ డెయిరీ. నాణ్యత, నవ్యత, నమ్మకం ఇవే ఈ సంస్థకు పెట్టుబడులు. అలాంటి చరిత్ర కలిగిన విశాఖ డెయిరీ వెనుక అవినీతి మరగలు దాగి ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా అవకతవకలు.. ఏ రికార్డ్ తెరిచినా.. తప్పుల తడక అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్వచ్ఛమైన పాల మాటున జరిగే అవినీతి బాగోతాన్ని బయటపెట్టేందుకు సర్కార్ సన్నద్ధమైంది.**

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




**సచివాలయం ప్రాంగణంలో**

**20 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ**

**పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు**

**అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి**


2లో


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

**రేపటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ మల్హోత్రా మల్హోత్రా నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం**

**ఆర్బీఐ 26వ గవర్నర్ గా మూడేళ్ల పాటు కొనసాగనున్న మల్హోత్రా**



# నిబంధనలకు విరుద్ధంగా... స్కంద వెంచర్లు

అటు ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టడమే కాకుండా అమాయక ప్రజల సైతం మోసం చేస్తూ నిత్యం ప్రతి ఏడాది కోట్లలో వందల ఎకరాలు వెంచర్లు వేసి తెలుగు రాష్ట్రాల సైతం వారి వెంచర్లు అన్ని అంగులతో సిద్ధం చేసి ప్రజలను ఆకర్షణవైతంగా కొన్ని ఏర్పాటు చేయడంతో పాటు భారీగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ప్రచారాలు చేస్తూ వారి వ్యాపారం మూడు పూలరకాయలుగా కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం వారిచ్చే మామూళ్లకు అలవాటు పడి వెంచర్ల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు నెలకొన్నాయి. మరోపక్క రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల అండదండలతో రైతుల కులాలను టోకెన్ అడ్వాన్స్ తోనే డెవలప్ చేస్తూ కనీసం అప్రూవల్ కూడా తీసుకోకుండా 33 అడుగుల రహదారులు వేస్తూ బడి గుడి పార్కు స్థలాలకు స్థలం కేటాయించకుండానే ప్లాట్లు నెలకొల్పి మార్కెట్లో అమ్మకానికి చేపట్టడం విడ్డూరంగా ఉంది. వెంచర్లలో వాగులు వంకలు ఏ డబ్ల్యూ ల్యాండ్లు వక్ౕబోర్డు దేవాలయ తదితర రకాల భూముల సైతం వెంచర్ల కలుపుకొని సాధారణ రేట్లతో పాటే ఆ భూములను కూడా అన్ని కోట్లకు పరిగెడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వెంచర్లలో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా కూడా గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారుల ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్ల నెలకొల్పి విదేశాలలో ఉన్న వ్యక్తుల సైతం టార్గెట్ చేసుకొని వారికి తక్కువ ధరలకు ప్లాట్లు కల్పిస్తున్నామని మాయ మాటలు చెప్పి ఉద్యోగస్తుల సైతం మోసపోయి ప్లాట్లను కొనుగోలు చేసిన తర్వాత గృహాల నిర్మించుకునేందుకు అనుమతుల కోసం కార్యాలయాలకు సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు ప్రదర్శనలు చేసిన ఆ వెంచర్లకు ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి మోసం చేసి స్థలాలు ప్లాట్లు విక్రయించారని తెలుసుకొని వారి బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర అవస్థలు పడుతున్నట్లు బాధితులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్కంద వెంచర్ల ముసుగులో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఆరాధిసి నిబంధనలకు విరుద్ధంగా నెలకొల్పుతున్న వెంచర్లపై చర్యలు తీసుకొని మోసపోయిన ప్రజలకు తగు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి ఫరూక్ కు ఆహ్వానం



**నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 10 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక ఎస్పీజీ కాలేజ్ గ్రౌండ్ రైల్వే స్టేషన్ రోడ్డు నందు డిసెంబర్ 18 వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరుగు సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని ఆహ్వానించిన కల్వరి టెంపుల్ ప్రతినిధులు పాస్టర్ అశోక్ కుమార్ , ప్రసాద్ , ఆదినారాయణ , తిమోతి , కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన అమ్మాయిని కాపాడిన నంద్యాల జిల్లా శ్రీశైలం పోలీసులు

**నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 10 పల్లె వెలుగు** నిన్నటి దినము అనగా 08.12.2024 వ తేదీ ఆదివారం సాయంత్రం సుమారు 04.00 గంటల సమయంలో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెల, వయస్సు 24 సం.లు, %ణ/శీ% నరసింహారావు ఇంట్లో వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాగాలేనందున లోన్ యాప్స్ ద్వారా రూ 15,000/- లోన్ తీసుకుని తీసుకున్న మొత్తానికి 5 రెట్లు ఎక్కువ మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని కట్టకపోతే లోన్ యాప్స్ వాళ్ళు ఆమె వ్యక్తిగత ఫొటోస్ వీడియోస్ ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం వలన ఆ వేధింపులు తట్టుకోలేక చనిపోవాలనే ఉద్దేశంతో శ్రీశైలం వచ్చి శ్రీశైలం నందు గల శిఖరం దగ్గర లోని 20 అడుగుల ఎత్తుగల ఫెన్సింగ్ గోడ నుంచి కిందికి దూకింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, ప్రసాద్ రావు వారి సిబ్బంది రవికుమార్, వెంకటనారాయణ, నాగవేణి, శివమహింద్రరెడ్డి, రఘునాధుడు, రాజేంద్రకుమార్, ప్రసాద్, లాల్యా లతోపాటు వెళ్లి రాత్రి అంతా అడివి లో గాలింపులు చేపట్టి దొరకకపోయేసరికి, మళ్లీ తిరిగి వేకువ జామునుంది ఆమె కోసం అడివి లో గాలింపులు చేపట్టి అతి కష్టం మీద బుర్రి వెన్నెల ను కనిపెట్టి అడవి నుండి బయటకు తీసుకుని వచ్చి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించి దెబ్బలతో ఉన్న ఆమెను శ్రీశైలం దేవస్థానం హాస్పిటల్ నందు చికిత్స ఇప్పించి క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. లోన్ ఆప్స్ మరియు సైబర్ నేరాల దృష్ట్యా జాగ్రత్త వహించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగినది. యువతిని ప్రాణాలుతో కాపాడినందుకు ఆమె కుటుంబ సభ్యులు శ్రీశైలం పోలీసులను అభినందించిన నంద్యాల జిల్లా ఎస్పీ.



## 5 ఏళ్లలో కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు

**జగన్ పై మంత్రి సవిత ఫైర్**

**5 నెలల్లో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం**

**చిన్న చెప్పల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి సవిత**



**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 9 పల్లె వెలుగు**
33 మంది ఎంపీలతో 333 సార్లు ఢిల్లీ వెళ్లింది బాబాయ్ హత్య కేసు, ఇతర కేసుల నుంచి తప్పించుకోడానికేనని, గడిచిన 5 ఏళ్లలో కేంద్ర నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని జగన్ పై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత మండిపడ్డారు. ప్రజలు తమపై ఉన్న నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు. కమలాపురం నియోజకవర్గం

చిన్న చెప్పల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుత్త చైతన్య కృషా?రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా సదస్సులో ఏర్పాటు చేసిన రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ రికార్డులను మంత్రి పరిశీలించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచామన్నారు. మహిళలకు 3 గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఉచితంగా ఇసుక ఇస్తున్నామన్నారు. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. మెగా డీఎస్సీ ఫైలుపై సీఎం చంద్రబాబు తొలి సంతకం చేసి, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత వైసీపీ పాలనలో భూ అక్రమాలు, కబ్జాలపై బాధితుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నామన్నారు.

**నేనూ రాయలసీమ బిడ్డనే.**

తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విమర్శించడం సరికాదని, 5 ఏళ్లలో మీరేం చేశారు... ఈ 5 నెలల కాలంలో మా ప్రభుత్వం ఏం చేసిందో దమ్ముంటే చర్చకు రావాలని మంత్రి సవిత సవాల్ చేశారు. తానూ రాయలసీమ బిడ్డనే అని, జగన్ 5 ఏళ్లలో చేసిందేమీ లేదని అన్నారు. అప్పట్లో తనకున్న 33 మంది ఎంపీలను ఢిల్లీకి 333 సార్లు పంపించి, బాబాయ్ గొడ్డలి పోటు హత్య కేసు, ఇతర కేసుల నుంచి బయట పడడానికి కాలం గడిపేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 5 ఏళ్లలో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని జగన్ పై మంత్రి సవిత దుయ్యబట్టారు. అనంతరం మంత్రి సవిత అర్జీలు దారులు నుంచి వినతులు స్వీకరించారు. 45 రోజుల్లో రెవెన్యూ సమస్యలకు పరిష్కారాలు చూపుతామన్నారు. గత వైసీపీ పాలనలో ఇటువంటి రెవెన్యూ సదస్సులు ఎప్పుడయినా నిర్వహించారా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

### ఎమ్మెల్సీగా బొర్ర గోపి మూర్తి ఎన్నిక

### మొదటి రౌండ్ లోనే 9165 ఓట్లతో గోపి మూర్తి గెలుపు

**కాకినాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 9 పల్లె వెలుగు**
రాష్ట్ర శాసన మండలి, తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలో అభ్యర్థి బొర్రా గోపీ మూర్తి అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైయ్యారు.సోమవారం స్థానిక జెఎన్టియూ కాకినాడ ప్రాంగణలోని డా.బిఆర్ అంబేత్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు.ఈ ఎన్నికలో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణరావు కు 5,259, దీపక్ పులుగు కు 102, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి) కి 81, డా.నాగేశ్వరరావు కవలకు 73 ఓట్లు లభించాయి. వ్యాలీడ్ ఓట్ల ఆధారంగా నిర్ధేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, దీనిని మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిలైల్డ్ కౌంటింగ్



లోనే 9,165 ఓట్లు లభించడంతో, ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, కాకినాడ ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు.

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మీడియా తో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీ గా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. దేశ ప్రగతిలో విద్యారంగ ప్రాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేసారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలిపారు

## నూజెండ్ల బీసీ హాస్టల్లో సందర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 9 పల్లె వెలుగు**
నూజెండ్ల బిసి బాలుర హాస్టల్ ను లిప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సోమవారం సాయంత్రం సందర్శించారు. హాస్టల్ విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే వసతి గదులు కారుతున్నాయని, పారిశుధ్యం క్షమించిందని, దోమల బెడద అధికంగా ఉందని, హాస్టల్లో టాయిలెట్స్ పిల్లలు చేత కడిగిస్తున్నారని, కరెంటు కొరత, వసతి గృహాల్లో ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, మెనూ



ప్రకారం భోజనం పెట్టడం లేదని, కనీసం త్రాగునీరు కూడా సక్రమంగా లేదని హాస్టల్ విద్యార్థులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి వద్ద వాపోయారు. వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఆగ్రహం వ్యక్తం చేసిన చీఫ్ విప్ జీవి జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బంగ్లాదేశ్ నేతల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర?యం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు.

బంగ్లాదేశ్లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్లోని ఇమామ్లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు.

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

## నాగబాబుకు మంత్రి పదవి చంద్రబాబు కీలక నిర్ణయం

మెగా బ్రదర్ నాగబాబు మంత్రి పదవి చేపట్టడం ఖాయమైంది. నాగబాబుకు రాజ్యసభ చాన్స్ ఇస్తారంటూ జరిగిన ప్రచారానికి నేటితో తెరపడింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర?యించినట్టు సీఎం చంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు.

ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా, పాతికమంది మంత్రులకు అవకాశం ఉంది. ప్రస్తుతం చంద్రబాబు క్యాబినెట్ లో 24 మంది మంత్రులు ఉన్నారు. జనసేన పార్టీకి 4 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండగా, ప్రస్తుతం పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు జనసేన నుంచి నాలుగో మంత్రిగా నాగబాబు క్యాబినెట్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు.

## పవన్ కల్యాణ్ ను చంపేస్తామంటూ బెదిరింపు కాల్స్... పోలీసులను అలర్ట్ చేసిన హెూంమంత్రి


పవన్ కార్యాలయానికి బెదిరింపు ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని కృష?లంక పోలీసులు గుర్తించారు. విజయవాడ లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్ లో ఉంటున్న మల్లికార్జున్ ఈ కాల్ చేసినట్టు నిర్ధారించారు. దాంతో, మల్లికార్జున్ ఫోన్ ట్రాక్ చేసేందుకు ప్రయత్నించగా... మల్లికార్జున్ ఫోన్ స్విచాఫ్ చేశాడు

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు.

గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట సూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు.

శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది.

శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు.

సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు.

సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

# వర్షాల నేపథ్యంలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది

**వర్షాలకు కళ్లాల్లో ధాన్యం రక్షణకు ఇప్పటికే 2 వేల టార్పాలిన్లు రైతులకు పంపిణీ చేసాం. మరో 500 టార్పాలిన్లు సిద్ధం చేసాంలి**

**కోత కోసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలి**

**జిల్లాలో వర్షాల నేపథ్యంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దుజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు, చీఫ్ బ్యూరో డిసెంబర్, 9: పల్లె వెలుగు** జిల్లాలో వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవిన్యూ శాఖల సిబ్బందిని అప్రమత్తం చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. జిల్లాలో రెండు రోజుల్లో సుమారు లక్షా 6 వేల 500 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉందన్నారు. తూఫాన్ కారణంగా జిల్లాలో ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం రక్షణ రైతులకు టార్పాలిన్లుఅందిస్తున్నామన్నారు. ఎక్కడా ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసున్నామన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లకు కూడా ధాన్యం సేకరణపై తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉందని వాటిని వెంటనే రైస్ మిల్లులకు చేర్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాల పడే హెచ్చరికల ద ృష్టిలో ఉంచుకుని అవసరమైన టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 22 వేల 826 మెట్రిక్ టన్నులు ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉందని, వాటిని వెంటనే తరలించేలా రెవిన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖాధికారులను అప్రమత్తం చేశామన్నారు. మరో 16 వేల 296 మెట్రిక్ టన్నులు కుప్పలు వేశారని, వాటి రక్షణకు రైతులకు ఇప్పటికే 2 వేల టార్పాలిన్లను రైతులకు అందించామని, మరో 500 టార్పాలిన్లు సిద్ధం చేశామని, అవసరమైతే మరిన్ని టార్పాలిన్లు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని కలెక్టర్ తెలిపారు. రానున్న రెండు రోజులలో వర్షాల కురుస్తాయన్న హెచ్చరికలను ద ృష్టిలో ఉంచుకుని వ్యవసాయాధికారులు సమన్వయము చేసుకుని వారి సూచనల మేరకు వరి కోతలు చేపట్టాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. టార్పాలిన్లు, ధాన్యం రైస్



మిల్లులకు ధాన్యం తరలింపులలో రైతులకు ఏమైనా సమస్యలుంటే దగ్గరలోని వ్యవసాయ, రెవిన్యూ, పౌర సరఫరాల అధికారులను ద ృష్టికి తీసుకువెళితే పరిష్కరిస్తారన్నారు. రైతులు తమ సమస్యలను 18004256453 లేదా 08812-230448, 7702003584 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేసినట్లతే అధికారులు తగు పరిష్కార చర్యలు తీసుకుంటారని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఖరీఫ్ సీజన్లో రూ. 450 కోట్ల విలువైన 1, 95, 366 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని 25 వేల 493 మంది రైతుల నుండి కొనుగోలు చేశారు

# రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిహెచ్ సురేష్ ఏకగ్రీవ ఎన్నిక

**నందవరం శ్రీనివాసులు రజక**



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 .పల్లె వెలుగు :** ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివ ృద్ధి చేయాలని సంకల్పంతో నంద్యాల జిల్లా నుండి సిహెచ్ సురేష్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు తెలిపారు. నంద్యాల పట్టణంలోని స్థానిక రాష్ట్ర రజక ఎస్సీ సాధన చైతన్య సమితి కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం విలేఖరులతో వ్యవస్థాపకుడు నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో రజక సామాజికవర్గం పై దాడులు అధికమయ్యాయని,రాష్ట్రంలో ప్రభుత్వ పోలీసు అధికారులు కూడా రజకుల పైనే తప్పుడు కేసులు నమోదు చేయడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాలో ఆవుకు మండలంలోని లింగంబోడు గ్రామంలో అతిదారుణంగా రజకుల సంభందించిన పోలాలను కబ్జా చేయడం జరిగిందని,చనుగొండ్ల గ్రామంలో ఇద్దరి రజక మహిళల పై కర్రలతో దాడిచేసిన ఘటన మరువక ముందే, కొలిమిగుండ్ల మండలంలో పెట్నికోట గ్రామంలో రజకుల ఇంటి ముందు రస్తా స్థలాన్ని కబ్జా చేసి, రజకుల పైనే దాడి చేయడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు జరగడానికి కారణం ఏమిటి అంటే అధికార పార్టీ నేతలే అని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రజకులు 90% శాతం టీడీపీకి అండగావున్నారని, ప్రస్తుత అధికార పార్టీకి రజకులు అండగా నిలిచి ఓట్లు వేయించినప్పటికీ, అధికారంలోకి రాగానే అధికార పార్టీ నేతలు పట్టి పట్టినట్లుగా రజకులపై దాడులు జరుగుతున్న ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధినేత ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రజకుల అభివ ృద్ధి కోసం సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అదేవిధంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రజకులకు అండగా నిలుస్తామని చెప్పి, టిడిపి ప్రభుత్వం అధికారులకు రాగానే చెప్పిన మాటలు మరచిపోయి రజకులను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 6న గిద్దలూరుకు చెందిన చాకలిసుహాసిని పై హత్య కేసు పై ఒక్క మంత్రి గాని ఎమ్మెల్యే గాని నోరు మెదపకుండ ఉండడం ఇంతకంటే దారుణ ఉందా, గత ప్రభుత్వంలో కంటే టీడీపీ ప్రభుత్వంలో రజకులనే టార్గెట్ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు.రాష్ట్రంలో,ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు.రజక సామాజిక వర్గానికి చెందిన మేధావులు, మహిళలు,యువత ఆలోచించుకొని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజకుల రక్షణ చట్టాన్ని అమలు చేసేందుకు ఉద్యమ బాటలో ముందడుగు వేయాలని కోరారు. అందుకోసమే రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పదవులను భర్తీ చేయడం,రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్ర ఉపాధ్యక్షులు గా సి.హెచ్ సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే రజక ఎస్సీ సాధన కోసం, రజక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# 45 రోజుల్లో భూ సమస్యల అర్జీలకు పరిష్కారం







**జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి సవిత**

**దొరసానిపల్లిలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి**

**భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు**

**ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం చూపొద్దు అధికారులతో మంత్రి**

**కడప చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9 పల్లె వెలుగు :** ప్రజల భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 45 రోజుల్లో వినతులకు పరివష్కారాలు చూపుతామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు

ప్రొద్దుటూరు నియోజక వర్గం దొరసానిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవిత ప్రజల నుండి వినతులను స్వీకరించారు ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయని అన్నారు.. కొందరు దౌర్జన్యాలతో తమ భూములుఆక్రమించుకున్నారంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఐదు నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80 వేల వరకు భూ సమస్యలపైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర?యించారన్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం చూపొద్దని అధికారులకు మంత్రి ఆదేశించారు. కార్యాలయాలకు వచ్చే సందర్శకులతో దురుసుగా ప్రవర్తించొద్దని మంత్రి సవిత స్పష్టంచేశారు

అభివ ృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం :

సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ఐదు నెలల కాలంలోనే అభివ ృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందన్నారు. ఒకవైపు పల్లె పండుగ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలునిర్మిస్తున్నామన్నారుఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. 5 ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న మాట మీద నిలబడి, మెగా డీఎస్సీ నిర్వహణకు సీఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుదారులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయబోతున్నామన్నారు. నేతన్నల అభివ ృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలులి :

రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకురాడానికి సీఎం చంద్రబాబునాయుడు క ృతనిశ్చయంతో ఉన్నాయరని మంత్రి సవిత తెలిపారు. 5 నెలల కాలంలో 5 సార్లు చేనేతపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారన్నారు. 10 వేల కోట్ల పెట్టుబడులతో నూతన టెక్స్ టైల్స్ పాలసీతీసుకొస్తున్నామన్నారు. మైలవరంలో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వ ృద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. నేతన్నలకు ఆరోగ్య బీమా పథకంఅందజేయబోతున్నామన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం మేర జీఎస్టీ రియింబెర్స్ మెంట్ ఇవ్వబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు విక్రయించడానికి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేనేత పరిశ్రమ అభివ ృద్ధికి సీఎం చంద్రాబు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మికుల్లో ఏర్పడిందని మంత్రి తెలిపారు. బీసీల అభివ ృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల జరిగిన బడ్జెట్ లో భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. బీసీ యువతకు ఉపాధి కల్పనకు 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలుఅందజేయనున్నామన్నారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవిత మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని తెలిపారు. పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, ఉచితఇసుకఅందజేస్తున్నామని, పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. భూ సమస్యలను ద ృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాప్రతినిదులు, అధికారులంతా ప్రజల ముంగిటకు వెళ్తున్నామని, తమది మంచి ప్రభుత్వమని మంత్రి సవిత తెలిపారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివ ృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివ ృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి పాటు బడుతున్నారన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలలో అధిక శాతం భూ సమస్యలు ఉండడం చేత..వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ సువరా?వకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలనుపరిష్కరించుకోవాలన్నారులిజేసి అదితి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో ఈ నెల ఆరవ తేదీ నుండి అన్ని మండలాల్లో ఈ రెవిన్యూ సదస్సులనునిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో వచ్చే అర్జీలలో దాదాపు 70 శాతం భూ సమస్యలే ఉన్నాయన్నారు. తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని ప్రజలనుద్దేశించి అన్నారు..


ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఆర్డీవో సాయిశ్రీ, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ, అటవీ, దేవాదాయశాఖ అధికారులు, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది



**కర్నూలు పల్లె వెలుగు..** విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రాష్ట్ర జూడో సంఘం కార్యదర్శి శ్రీధర్ అన్నారు. సోమవారం జిల్లా జంప్ రోప్ సంఘం ఆధ్వర్యంలో అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలను ఆయన రాష్ట్ర సెపక్తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు క్రీడా సాధనకు కొంత సమయాన్ని కేటాయిస్తే మేటి క్రీడాకారులుగా తయారవుతారని అన్నారు. ఈనెల 14 నుంచి 15 వరకు సత్యసాయి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా జంప్ రోప్ సంఘం కార్యదర్శి జోసఫ్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా ఎంపిక పోటీలకు వందమంది క్రీడాకారులు హాజరయ్యారు.

## ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా 60 పందుల తరలింపు



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 9పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా పందుల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరిధిలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తున్న 60 పందులను పట్టించి వాహనంలో ఊరి శివార్లకు పంపించడం జరిగిందని ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. పందుల ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రాచీన సంగమేశ్వర శిఖరానికి ప్రత్యేకపూజలు

**కొత్తపల్లి: డిసెంబర్ 9 పల్లె వెలుగు** శ్రీశైలం జలాశయంలో క్రమేపీ నీటిముఖం తగ్గుముఖం పడుతుంది. దీంతో సోమవారం జలాశయం నీటి మట్టం 885 అడుగుల నుంచి 864 అడుగులకు చేరుకుంది. దీంతో మండలంలోని సప్తనదీ సంగమ ప్రాంతంలో జాలాధీవాసంలో ఉన్న ప్రాచీన సంగమేశ్వరాలయ శిఖరభాగం బయపడుతుంది. దీంతో సోమవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ శిఖరభాగానికి ప్రత్యేక పూజలు చేశారు. శిఖరభాగంపై పరమేశ్వరుడి ముఖాల ఉంచి కుంకుమార్చన, పుష్పార్చన, నదీజలాలతో అభిషేకం, మహా మంగళహారతి వంటి విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# ప్రజల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలి





## లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ...ప్రజల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ కు సంబంధించి లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల అధికారులు లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను ఓపెన్ చేసి చూడడం లేదని, ఈ అంశంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.. సి.బెలగల్ తహశీల్దార్,కర్నూలు ఆర్డీఓ, వెల్దుర్తి తహశీల్దార్, మద్దికెర తహశీల్దార్,గూడూరు తహశీల్దార్, ఎమ్మిగనూరు తహశీల్దార్ 1 నుంచి 5 రోజుల్లోపు అర్జీలు చూడలేదని, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి 7 రోజులైనా చూడలేదని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు.. ఎప్పటికప్పుడు సైట్ ఓపెన్ చేసి పరిశీలించి అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి, ఆదోని లాగిన్ కు అర్జీ వచ్చి 14 రోజులైనా ఇంకా ఎందుకు ఓపెన్ చేసి చూడలేదని, అతనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు.

రీఓపెన్ కేసులకు సంబంధించి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, పత్తికొండ వద్ద 6 కేసులు రీఓపెన్ అయ్యాయని, వాటిని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఇంకా 10 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని జాప్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

సాంఘిక సంక్షేమ వసతి గ ృహాల మరమ్మత్తులకు రూ.8కోట్లు మంజూరు

జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గ ృహాల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.8 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. వెంటనే %ూ్రాజుఔ×ణజ% ద్వారా పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అదే విధంగా బిసి సంక్షేమ వసతి గ ృహాల మరమ్మత్తుల కోసం నిధుల మంజూరు చేయాలని కోరుతూ సంబంధిత శాఖ ఉన్నతాధికారికి డిఓ లేఖను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ బీసీ వెలారే అధికారిని ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సర్జికల్ (ఆప్రాన్స్) గౌను మరియు టవల్స్ విరాళం

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు



**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అశ్విని హాస్పిటల్ వారు రెండు లక్షల 10వేల రూపాయల విలువ గల 300 సర్జికల్ (ఆప్రాన్స్) గౌన్లు మరియు 300 టవల్స్ లను విరాళంగా అందజేసినట్లు తెలిపారు.

శస్త్రచికిత్సకు శస్త్రసర్జికల్ గౌన్లు మరియు టవల్స్ ఇవ్వడానికి ముందు కొచ్చిన అశ్విని హాస్పిటల్ డైరెక్టర్, అయిన డా.సి.శ్రీనివాస రెడ్డి, కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రిలోని సర్జికల్ గౌన్లు మరియు టవల్స్ లను పలు ఓటీ విభాగాలకు అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.శ్రీరాములు, డా.సీతారామయ్య, అనస్థీషియా హెచ్ ఓ డి, డా.విశాల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డా.సి.శ్రీనివాస రెడ్డి, డా.బి.సురేష్ కుమార్ రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ %+%2, శ్రీమతి. విమలమ్మ, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

## ఘనంగ యాదవ బంధుమిత్రుల సన్మాన కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 . పల్లె వెలుగు** యాదవ రాజకీయ పార్టీ నాయకులు సామాజిక వేత్తలు, నంద్యాల యాదవ్ పెద్దలను సత్కరించడం జరిగింది.యాదవ వనభోజక కమిటీ %ు% యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ పెద్దలను గౌరవించి సత్కరించడం మాకు చాలా ఆనందంగా ఉంది.యాదవుల ఐక్యత గురించి మరియు అభివ ృద్ధి గురించి చర్చించడం జరిగింది.నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్స్ అయిన తర్వాత

నూతన కమిటీ ఆధ్వర్యంలో ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు యాదవ అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడతామని యాదవ సభ్యులు చర్చించడం జరిగింది. జై యాదవ్ జై మాధవ్.ఈ కార్యక్రమంలో ప ృధ్వీరాజ్ యాదవ్,భోధనం చంద్రశేఖర్ యాదవ్, విజయ్ గౌరి యాదవ్, బుసకానీ వెంకటేశ్వర్లు యాదవ్, నాగ శేషుడు యాదవ్ భీమవరం గోపాల్ యాదవ్,హరి యాదవ్,నంద కుమార్ యాదవ్ మధు యాదవ్ తదితరులు యాదవ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటేలో3 పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ చదలవాడ నాగ రాణి

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 9, పల్లె వెలుగు** కరాటే విద్యలో మరింతగా రాణించి జిల్లాకు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఇటీవల మలేషియాలో నిర్వహించిన కరాటే పోటీల్లో మూడు పథకాలు సాధించిన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విద్యార్థులు శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలుసుకోవడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఇంతకుముందు ఏ యే ప్రాంతాలలో ఎన్నిసార్లు విజయం సాధించారు, తదితర సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందరరేలో శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ మలేసియా దేశంలో జరిగిన కరాటే పోటీల్లో ఈ ముగ్గురు విద్యార్థులతో పాటు 11 దేశాల్లోని 16 మంది ఎంపిక అయ్యారని, వారిలో ఈ ముగ్గురు విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలను నేతల అశ్విని, దండే ప్రియ, బత్తుల జెస్సీ లు సాధించడం జరిగిందని, వీరందరూ ఇమ్మానుయేల్ చిల్డ్రన్ హెూమ్ లో వసతి పొందుతున్నట్లు తెలిపారు. వీరు 9, 10 తరగతి లను భీమవరంలోని ఎస్ జె జి ఎం హై స్కూల్ నందు చదువుచున్నట్లు వివరించారు. కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. క్రీడలలో రాణిస్తే వ్యక్తిగత గుర్తింపుతో పాటు జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి ప్రత్యేక



గుర్తింపు వస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలను సాధించి జిల్లాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సందరరేలో శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఇమ్మాన్యుయేలు చిల్డ్రన్ హెూమ్ నిర్వాహకులు ఎన్ఎస్ పాల్, కరాటే లో మెడల్స్ సాధించిన విద్యార్థులు అశ్విని, ప్రియ, జెస్సీ లు, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి.



## పి.జి.ఆర్.ఎస్.కు 34 వినతులు. కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 9 పల్లె వెలుగు** ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 34 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా సుమారు 34 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు.

తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. అలాగే గొల్లవానిగుంట, శ్రీనివాస పురం లో డ్రెయినేజీ కాలువలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, టౌన్ బ్యాంక్ సమీపంలో రాత్రుల్లో టిఫిన్ బండ్లు ఉండడంతో తాగుబోతుల సమస్య ఎక్కువగా ఉంది పరిష్కరించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కోసం నగదు కట్టామని, ఇండ్లు ఇవ్వలేదని డబ్బులు తిరిగి ఇవ్వాలని, పక్కింటివారి చెట్టు మాఇంటిపై పడేలా ఉంది కత్తిరించాలనీ, శెట్టిపల్లిలో రోడ్లు, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, శివజ్యోతి నగర్ లోని అంధుల శరణాలయం వద్ద సమస్యలు పరిష్కరించాలని, గోవింద నగర్ వద్ద డ్రెయినేజీ కాలువ నిర్మాణం కొరకు రోడ్డు తవ్వి వదిలేశారని, బ్యాంక్ కాలని ప్రజల సౌకర్యార్థం పార్కుల్లో మరమ్మత్తులు చేయించాలని, కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇప్పించాలని కమిషనర్ ను ప్రజలు కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు



పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, సెక్రటరీ రాధిక, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలి

**కొత్తపల్లి: డిసెంబర్ 9 పల్లె వెలుగు** దుద్యాల గ్రామంలోని ఎస్సీకాలనీలలో నీటిట్యాంకులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఈ రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీఓ మేరికి వినతిపత్రం అందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దుద్యాల గ్రామంలోని ఎస్సీకాలనీలైన మాదిగ, మాల కాలనీలలో పంచాయతీ వారు నేరుగా పైపుల ద్వారా నీటి సరఫరా చేయిస్తున్నారన్నారు. దీని ద్వారా నీరు వ ృథా అవ్వడంతోపాటు, నీరు రోడ్లవెంట పారుతుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారు. గ్రామ పంచాయతీ వారు గ్రామంలో ఇకపై రెండురోజులకు ఒకసారి మాత్రమే నీటి విడుదల జరుగుతుందని దండోరా వేశారన్నారు. దీనివల్ల ఎస్సీకాలనీల ప్రజలు వేసవిలో నీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఎక్కడ నీరు పారితే అక్కడికి వెల్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి మాదిగ, మాల కాలనీలలో నీటిట్యాంకులు ఏర్పాటుచేసి నీటి కష్టాలు తీర్చాలని కోరారు. అదేవిధంగా కాలనీలలో సీసీ రోడ్ల వెంట ఉన్న డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో వాటి వెంట వర్షపునీరుగాని, మురికి నీరుగాని పోవడంలేదన్నారు. వాటిని వెంటనే శుభ్రం చేయించి కాలనీల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.



## కేంద్రప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలి

**కొత్తపల్లి: డిసెంబర్ 9 పల్లె వెలుగు** అదాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాలు క్రోనీ కాపీటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని ఇందుకోసం సంయుక్త పార్లమెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్ డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం సిపిఐ మండల కమిటీ సమితి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ సెంటర్లో డిమాండ్ డే సందరమేుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అదాని సంస్థలకు మేలు జరిగే విధంగా నడుచు కుంటుందన్నారు. విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఆదాని గ్రూపులకు రూ.1750 కోట్లు లంచంగా ఇచ్చారని విమర్శించారు. దీంతో 25 సంవత్సరాల పాటు ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయలు అదనపు భారం పడుతుందన్నారు. అదేవిధంగా నిరుద్యోగం నిర్మూలిస్తామని చెప్పిన మోది ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేయలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏమి కొని తినలేని పరిస్తితి నెలకొందన్నారు. దేశ సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశామన్నారు. ఈ కార్యక్రమంలోయూనియన్ సభ్యులు భీమలింగం, బాలక ృష?. లింగమయ్య, మహేష్, శివన్న, తిక్కస్వామి, పుల్లయ్య నాయక్, అంజి, శివ, శివలింగం, వెంకట లింగం, గోవిందు, వెంకటేశ్వర్లు, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పంట కాలువలను గుర్తించి రైతులకు న్యాయం చెయ్యండి..ఎమ్మార్పీఎస్ డిమాండ్.

పాములపాడు డిసెంబర్ 9 పల్లె వెలుగు –: ప్రభుత్వ పంట కాలువలను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్ స్వాములు మాదిగ అధికారులు డిమాండ్ చేశారు

ఈ సందరరేగా ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పిస్తూ ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో ఊరికి ఆనుకొని ఉన్న గుడిపాల్ల పంట కాలువను పూడ్చడం వలన అధికారులు గుర్తించకపోవడం వలన 521. 554. 518.519 సర్వే నంబర్లలో గల పెద్ద శివుడు తమ్మ రాజు శ్రీనివాసులు పి శివుడు ఎస్ వెంకటేశ్వర్లు అనే రైతులకు సంబంధించిన పది ఎకరాలకు సాగు నీరు లేక గత మూడు సంవత్సరాల నుండి పంటలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు.ఇంకొక రైతు పైన కాలువను పూడ్చినందుకు నా పొలం దగ్గర నీళు ఎక్కువ అవుతున్నాయని ఎత్తుగా కట్టడం వలన 540. 541.521.539.519 568. 569. సర్వే నంబర్లకు చెందిన

కురు సాహెబ్ రాముడు నాగేశ్వరరావు వీరస్వామి ఇస్మాయిల్, హిమాంస శివ దస్తగిరి రామక ృష?డు అనే రైతులకు సంబంధించిన 15 ఎకరాల భూమి మునకకు గురై పంటలు మునిగిపోతున్నాయని దాదాపుగా నెల రోజులు నుండి రెవిన్యూ అధికారులకు కేసీ కెనాల్ అధికారులకు నిరసన రూపంలో వినతి పత్రాలు మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించిన ఇంతవరకు న్యాయం జరగలేదని ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక పై నమ్మకం పోతుందని ఆయన అన్నారు. మరియు జిల్లా కలెక్టర్ గారి ద ృష్టికి తీసుకెళ్లిన కిందిస్థాయి అధికారులు సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతుల పొలాలు ఒకవైపు ఎండిపోతున్న మరోకవైపు మునిగిపోతున్న నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .వెంటనే సమస్యను పరిష్కరించకుంటే రైతులను సమాయత్తం చేసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ రైతులు పాల్గొన్నారు



## సిజరిన్ కాన్పులు చేస్తూ మహిళల ప్రాణాలు చలగాటమాడుతున్న ప్రైవేట్ హాస్పిటల్లో పై చర్యలు తీసుకోవాలి.

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్నగర కార్యదర్శి తిరుపాల్



కర్నూలు పల్లె వెలుగు ......జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల వారు ఆరోగ్యశ్రీ కింద గరిణే స్త్రీలకు కాన్పులు చేయకుండా సిజేరియన్ కాన్పులో చేస్తూ ఆరోగ్యశ్రీ డబ్బుల కోసం మహిళల ప్రాణాలతో అలగాటమాడుతున్న ప్రైవేట్ చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి తిరుపాల్ సోమవారం ప్రజాదర్బార్ లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందరరేగా మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో వారు గరిణే స్త్రీల పట్ల వ్యవహరిస్తూ ఎలా పెడితే ఎలా సీజరిన్ కాన్పులు చేస్తున్నారు అలాగే కాన్పులు చేసిన తర్వాత వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మగపిల్లాడు పుడితే 2000 ఆడపిల్ల పుడితే 1000 ఆస్పత్రి సిబ్బంది నిలువు దోపిడి చేస్తున్నారు ఇలాంటి ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పార్టీ నాయకులు పుల్లన్న, రమేశ్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, ప్రారంభించాలి

### -మాల మహానాడు

పాములపాడు డిసెంబర్ 9 పల్లె వెలుగు – రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(ఎస్ డబ్ల్యూ పిసి, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం)ను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించి, ప్రారంభించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న కోరారు. ఈ సందరరేగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న మాట్లాడుతూ ఇంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వంలోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో పరిశుభ్రతే ఆరోగ్యం, మనమందరం ఒక అడుగు ముందుకు స్వఛతే వైపు వేద్దాం అనే నినాదంతో గ్రీన్ అంబాసిడర్లను పెట్టి, గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి తడి చెత్తను, పొడి చెత్తను సేకరించి తీసుకొని రావడానికి వీరిని నియమించడం జరిగిందన్నారు. ఈ సేకరించిన వ్యర్థాలను ఎస్ డబ్ల్యూ పిసి ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రానికి తీసుకెళ్లి, అక్కడ తడి చెత్తను, పొడి చెత్తను, మరియు పాత వస్తువులను సపరేట్ చేసి, ఆయా గాట్లలో వేయాలన్నారు. ఈ సేకరించిన చెత్త నుండి వర్మి కాంపోస్టును తయారు చేయడానికి, ఇనుము, ప్లాస్టిక్, గాజు, వంటి పాత వస్తువులను రీసైకిలింగ్ చేయడానికి మిషనరీని ఏర్పాటు చేసి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(ఎస్ డబ్ల్యూ పిసి-ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం)ను కోట్లు ఖర్చుపెట్టి నిర్మించడం జరిగిందన్నారు. వీటి వలన స్వఛభారత్




కార్మికుల(గ్రీన్ అంబాసిడర్)కు గౌరవ వేతనంతో కూడిన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గ్రామాలు పచ్చదనంతో పరిశుభ్రతతో విరసిల్లుతాయని, ఈ కేంద్రాల వలన గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరుగుతుందనే ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ గత వైసిపి ప్రభుత్వంలో ఈ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను మూసి వేయడం జరిగిందన్నారు. ఇవి మూసి వేయడంతో చాలా గ్రామపంచాయతీలలో గ్రీన్ అంబాసిడర్లకు ఉపాధి పోయిందన్నారు. ఈ కేంద్రాలు నిరరేయంగా ఉండడం వలన మందు బాబులకు, ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా ఉన్నాయన్నారు. కొన్నిచోట్ల గ్రీన్ అంబాసిడర్లు పనిచేస్తున్న కూడా వీళ్లు ఇంటింటికి వెళ్లకుండా కేవలం ప్రధాన రహదారుల వెంట ఉన్న చెత్తను మాత్రం తొలగించడం జరుగుతున్నదన్నారు. కనుక ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ కేంద్రాలను వెంటనే ప్రారంభించి, గ్రీన్ అంబాసిడర్లకు ఉపాధిని, గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంచడానికి, గ్రామాలకు పచ్చదనాన్ని పరిశుభ్రతను కల్పించడానికి, ప్రజల ఆరోగ్యానికి దోహదపడాలని ఆయన కోరారు.

## పెట్టుబడులేని ప్రకృతి వ్యవసాయంతో మేలు



జూపాడు బంగ్లా డిసెంబర్ 9 పల్లె వెలుగు ) పక ృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆకుకూరలు పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మంచివని వాటిని ప్రోత్సహించాలని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో డి గోపిక ృష్ పేర్కొన్నారు. సోమవారం ఐ సి ఆర్ టి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆవరణ నందు ఏర్పాటు చేసినా ప్రక ృతి వ్యవసాయానికి సంబంధించిన ఆకుకూరలు పండ్లను స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సందరరేగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పద్ధతిలో పండించిన పక ృతి ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. మహిళల సంఘాలను అభివ ృద్ధి కార్యక్రమంలో భాగస్వాములు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రైతే రాజన్న నినాదాన్ని పక ృతి వ్యవసాయం నిజం చేస్తుందన్నారు. ఈ విధానం రైతులకు లాభసాధిగా ఉండడంతో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అంబమ్మ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ఎం. నాగేంద్రబాబు, మండల వ్యవసాయ అధికారిబి. క ృషా?రెడ్డి, ఎం.రాధిక ,ఎస్. పార్వతి ,ఎన్. వెంకట శేషమ్మ, జె. జయమ్మ, పాల్గొన్నారు.

## భగవద్గీత సకల శాస్త్రముల సారాంశం





### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 పల్లె వెలుగు :భగవద్గీత సకల శాస్త్రముల సారాంశమని, మానవుడు మాధవుడుగా తనను తాను సముద్ధరించుటకు ఉపకరించే గ్రంధరాజము భగవద్గీత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పద్మావతీ నగర్ లోని శ్రీక ృష? మందిరం నందు నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలలో ప్రథమ, ద్వితీయ, త ృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 1000-00, 750-00, 500-00 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, రామాయణ సంగ్రహం పుస్తకాలను బహూకరించారు. 6-7 తరగతులలో బి.సుస్మిత -ప్రథమ, ఎస్ చతురశ్రీ- ద్వితీయ, ఎన్.హనీష- త ృతీయ 8-9 తరగతుల విభాగంలో యం.సూర్య ధరణి - ప్రథమ, బి. తరుణ్- ద్వితీయ, యం.షణ్ముఖేశ్వరి- త ృతీయ విజేతలుగా నిలిచారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శ్రీక ృష? మందిర కమిటీ భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ పోటీలకు యం.పార్వతి, డాక్టర్ ఎస్.దేవి దయానంద సింగ్, జి భానోజీ రావు, కె.శిరీష, యం. సంగీత, అపర? దీపిక పుష్పలత, యం.సత్యా రెడ్డి న్యాయం నేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పార్ధసారధి క ృష?, విజయ చంద్రుడు, వెంకటేశ్వర్లు, ప ృథ్వీరాజ్ యాదవ్, గోపాలక ృష? యాదవ్, శివశంకర్ యాదవ్, అరుణమ్మ,లక్ష్మీదేవి, వెంకటమ్మ, శ్రీక ృష? భగవాన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించండి




కర్నూలు పల్లె వెలుగు ....రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా ఏఐటియుసి

ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూల్ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల తమ దీరెకాలికంగా అపరాస్క ృతముగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందరరేగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునియప్ప మాట్లాడుతూ 2024 సమ్మె సందరరేగా గత ప్రభుత్వం అంగీకరించిన మున్సిపల్ కార్మికుల డిమాండ్ల ను పరిష్కరించలేదు ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం కూడా మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పట్టించుకోవడము లేదని అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఔట్సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని యూనిఫామ్ బట్టలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టైమ్ స్కేల్ కార్మికుల ను పర్మనెంట్ చేయాలని ఈ సందరరేగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందరరేగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి మాట్లాడుతూ పర్మనెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరముల నుండి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ వేతనాలను చెల్లించాలని డి ఏ లను విడుదల చేయాలని 11వ పి ఆర్ సి 12వ పిఆర్సి కమిషన్లను ఏర్పాటు చేయాలని సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోవిడ్ 19 తరువాత తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకురావాలని రిటైర్డ్ కాబడిన కార్మికుల పిల్లలకు కాంట్రాక్టు ఉద్యోగాలు ఇవ్వాలని రిటైర్డ్ కాబడిన కార్మికుల కమ్యూ టేషన్ బిల్లులు స్థానిక ఖజానా కార్యాలయంలోని మంజురుయ్యల ఉత్తర్వులు ఇవ్వాలని రిటైర్డ్ కార్మికులకు ఏపీ జి ఎల్ ఐ బీమా సొమ్ము లెన్ క్యాష్ మెంట్ హాఫ్ వరల్డ్ లీవ్ సొమ్ములను ఆర్బిఐ నుండి తక్షణం విడుదల చేయాలని మున్సిపల్ కార్మికులకు ఉచిత ఇళ్ల స్థలాలను మున్సిపల్ కాలనీలలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్మికులు ఆదివారం రోజు ఆడబిడ్డల తో ఆనందంగా గడిపేందుకు ఆదివారం రోజు పూర్తి సెలవులు ఇవ్వాలని ఈ సందరరేగా ప్రభుత్వా ము స్పందించకుంటే చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ డిప్యూటీ కార్యదర్శి టి రామాంజనేయులు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం మున్సిపల్ కాంటాక్ట్ సంగం నాయకులు దేవ సాయం మాణిక్యం నాగేంద్ర ఎల్లప్ప మల్లేశ్వరి లక్ష్మి మహేశ్వరి పద్మ లాలమ్మ రామేశ్వరి శ్యామలమ్మ సాయినాథ్ అయ్య రాజు మల్లికార్జున మధు సతీష్ అమర్నాథ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కనికరం లేని కన్నకొడుకులు రోడ్డున పడ్డ రాములమ్మ

### ఆదరించిన పద్మావతి, కాశీనాయన ఆశ్రమాలు

### రాములమ్మకి అండగా నిలిచిన సూార్తీ దాతలు



డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :09 ఉమ్మడి కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన రాములమ్మ అందరు ఉండి కూడా అనాధల రోడ్డుపై ఉండగా సూార్తీ సేవా సమితి బ ృదం పురుగులు పట్టిన రాములమ్మ చేతి గాయానికి మూడు నెలలపాటు సపర్యలు చేసి సంపూర? ఆరోగ్యవంతురాలిగా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రాములమ్మ విషయంలో అన్ని విధాలుగా అండగా నిలిచిన మదీనా క్లినిక్ మౌలాలి కి, వారి సిబ్బందికి, సూార్తీ దాతలకు, ఆశ్రయం ఇచ్చిన పద్మావతి, కాశీనాయన సేవాశ్రామాల నిర్వాహకులకి సూార్తీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. కన్న కొడుకులు పట్టించుకోకపోయినా ఆదుకున్న సూార్తీ టీమ్ కి రాములమ్మ కన్నీటి క ృతజ్ఞతలు తెలియజేశారు. దేవుడు ఇచ్చిన అవకాశాన్ని మేము నిర్వర్తించామని సూార్తీ మధు అన్నారు.

## రసాయన రహిత వ్యవసాయమే జీవనాధారం....

### రసాయనాలకు స్వస్తి పలకాలి.. సేంద్రియ వ్యవసాయం చేయాలి.....

వెలుగోడు డిసెంబర్09 పల్లె వెలుగు వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలో వరి కోత అనంతరం ఆరబోసిన వారి ధాన్యాన్ని పరిశీలించిన ఏవో పవన్ కుమార్. వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైనది ఆహారం, ఆ ఆహార పంటలకు మూలం వ్యవసాయం. వ్యవసాయంలో రసాయనాలు ఉపయోగించకుండా పండించిన ఆహార ధాన్యాలే మనిషి మనుగడకు మూలం. వ్యవసాయంతో పాటు రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల చెట్లు, ఔషధ మొక్కలు, చిరుధాన్యాలు, త ృణధాన్యాలు, పప్పుధాన్యాలు పండించడం వ్యవసాయానికి అనుబంధం కావాలి. చిన్న సన్నకారు రైతులు సమూహాలుగా, సహకార బ ృందాలుగా గ్రామ గ్రామాన ఏర్పడి మోనో కల్చర్ వదిలి బహుళ పంటల వ్యవసాయానికి నాంది పలికితేనె రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని ఏఓ పవన్ తెలిపారు.

**ప్రక ృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు ప్రదర్శన...**

వెలుగోడు ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రక ృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు కూరగాయలు మండల స్థాయి అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి, అంజిత్ కుమార్ రెడ్డి రామక ృష? , ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది క ృష? స్వామి నాగేంద్ర హేమలత పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 17 అర్జీలు**

కర్నూలు పల్లె వెలుగు ........ప్రతి సోమవారం నగరపాలకలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటన్నింటిని నిశితంగా పరిశీలించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ప్రజారోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. రాజీవ్ గృహా కల్ప 3వ బ్లాకు నందు కొత్త బోరు వేయించాలని కాలనీ వాసులు కె.లక్ష్మిరెడ్డి, వెంకటరాముడు, సంజీవ రెడ్డి తదితరులు కోరారు.
2. ఎఫ్.సి.ఐ. కాలనీ -1 నందు రహదారులు, మురుగునీరు కాలువలు నిర్మించాలని స్థానికులు ప్రకాశ్, విజయభాస్కర్, భూపాల్ రెడ్డి తదితరులు విన్నవించారు.
3. బాలాజీ నగర్ క్రీ సెంట్ హైట్స్ అపార్ట్మెంట్ నందు పూడికతీత పనులు చేపట్టాలని నివాసులు రిటైర్డ్ తాసిల్దార్ లక్ష్మణ స్వామి, ఎం.ఎన్. హుస్సేన్, చంద్రశేఖర్, యూనూస్ తదితరులు కోరారు.
4. అశోక్ నగర్, భగత్ సింగ్ వైపు నుండి వచ్చే మురుగునీరును కేసి కెనాల్‌లోకి వెళ్ళకుండా 8 నెలల క్రితం నిలపేసినందున, దానికి ప్రత్యామ్నాయ పరిష్కార మార్గం చూపాలని టిడిపి బూత్ ఇంచార్జి పుసులూరు ప్రభాకర్, బసన్న తదితరులు విన్నవించారు.
5. నగరపాలక నందు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి తాత్కాలిక సిబ్బంది నియామకం కోసం రాధమ్మ అను మహిళా టెండర్లు వేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు టి.శ్రీను ఫిర్యాదు చేశారు.



## పంటల బీమా పై అవగాహన కల్పిస్తున్న. మండల వ్యవసాయ అధికారి బి కృషా?రెడ్డి



జూపాడుబంగ్లా డిసెంబర్ 9 పల్లె వెలుగు మండల కేంద్రంలోని రైతు బజార్ల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు వహించారు. ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి బి కృషా?రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పై రైతులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బీమా చేయించుకోవడం వల్ల పకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసా ఉంటుందన్నారు. రబిలో సాగు చేస్తున్న పంటలు శనిగా, పొగాకు, జొన్న, మినుము, చేస్తున్న రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని కలిసి నమోదు చేసుకోవాలని తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని జూపాడుబంగ్లా మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు. బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవడానికి డిసెంబర్ 15వ తేదీ చివరి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# నంద్యాల పట్టణంలో డిమాండ్ డే నిర్వహణ



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 . పల్లె వెలుగు ):సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు అదాని గ్రూప్ కంపెనీల అవినీతి తప్పిదాలు క్రోనీ కాపీట లిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర పై దర్యాప్తు చేయాలని ఇందుకోసం సంయుక్త పార్లమెంట్ కమిటీ జీపీస్ ఏర్పాటు చేయాలని సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం డిమాండ్ డే సందరమేుగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఎమ్మార్వో స్పందించకపోతే కార్యాలయాన్ని కొంతసేపు దిగ్బంధించడం జరిగింది .తరువాత తహసిల్దార్ ప్రియదర్శిని కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ తెలిపారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అదాని సంస్థలకు మేలు జరిగే విధంగా నడుచు కుంటుంది. మన రాష్ట్రంలో (స కీ )ద్వారా విద్యుత్ కొనుగోలు చేసేందుకు అదాని 1750 కోట్లు లంచంగా ఇచ్చారని చెప్పారు తరువాత 25 సంవత్సరాల పాటు ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయలు అదనపు భారం



పడుతున్నది అని అన్నారు అదేవిధంగా నిరుద్యోగం నిర్మూలిస్తామన్నారు అమలు కాలేదు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏమి కొని తినలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుశీలమ్మ. చాంద్ భాషా తులసమ్మ రంజిత్ రవి మస్తాన్ సుధాకర్ రాము దినేష్ మా భాష తదితరులు పాల్గొన్నారు .

## చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ ల జయంతి వేడుకలు

**నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత**



కర్నూలు పల్లె వెలుగు ....ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు ముడియం సునీత ఆధ్వర్యంలో బేతంచర్ల నందలి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయులు చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ ల జయంతి వారోత్సవాల సమావేశంలో మహిళలు,విద్యార్థులు,మేధావులు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి పిలుపునిస్తూ కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కటికె భాను, ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, బేతంచర్ల మండలం అధ్యక్షురాలు కొమ్ము పెద్దక్క, శంకలాపురం గ్రామ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఎంబాయి గ్రామ అధ్యక్షురాలు చాకలి జయమ్మ, రుద్రవరం గ్రామ అధ్యక్షురాలు బోయ లక్ష్మి, సిమెంట్ నగర్ అధ్యక్షురాలు ఖాజాబీ,సుబ్బమ్మ, వెంకటేశ్వరమ్మ, మాలమహానాడు అధ్యక్షులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కుంభకోణాలలో అదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై విచారణ జరిపించి అరెస్టు చేయాలి

**-గోస్పాడు గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లనుఅడ్డగించిన**

**-సిపిఐ ,రైతు సంఘం నాయకులు**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 పల్లె వెలుగు ):దేశంలో అదాని గ్రూపు కంపెనీలు విద్యుత్తు ఒప్పందాలపై కుంభకోణాలను వెలికి తీసి అవినీతికి పాల్పడిన అధాని ని వెంటనే అరెస్టు చేయాలని. నిత్యావసరాలు తగ్గించాలని. నిరుద్యోగ నిర్మూలించాలని. సిపిఐ జాతియ సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డే. సందరరేగా గోస్పాడు ఎండిఓ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం గోస్పాడు ఎమ్మార్వో గోసుమొద్దిన్ గారికి డిమాండ్ తో కూడిన వినతిపత్రం . ఇవ్వడం జరిగిందని.అనంతరం




గోస్పాడు గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సిబ్బందిని అడ్డుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి హరినాథ్ అధ్యక్ష వహించడము జరిగింది.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిలాని భాష.సిపిఐ గ్రామసహాయ కార్యదర్శిఎస్ మౌలా.ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి గోకారిపాల్గొన్నారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఫల్యాలు వ్యతిరేకిస్తూ కార్పొరేట్ సంస్థల అదాని గ్రూప్ విద్యుత్ ఒప్పందాలలో అవినీతికి పాల్పడి నాలుగు రాష్ట్రాలలో దాదాపు 2100 కోట్లు ముడుపులు ఇచ్చి ఒప్పందాలను కుదుర్చుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయని వాటిపై సమగ్ర విచారణ జరిపించి అవినీతి అక్రమాలకు పాల్పడిన అధాని ని అరెస్ట్ చేయాలని అధారి గ్రూప్ కంపెనీల అవినీతి. తప్పిదాలు ఆశ్రిత పచ్చ పాతధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్ర పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జె పి సి )ఏర్పాటు చేయాలని. మణిపూర్ లో జరుగుతున్న హింసాంతక సంఘటన పరిస్థితులపై పార్లమెంటు చర్చించాలని అధిక ధరలు తగ్గించి.నిరుద్యోగ నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వ హయాంలో 1750 కోట్లు ముడుపులు చెల్లించి రాష్ట్రంలో 25 సంవత్సరాలు విద్యుత్ పెంపుదలను చేసేందుకు రాష్ట్ర ప్రజలపై110 లక్షల కోట్లు విద్యుత్ భారం వేసేందుకు అదాని గ్రూప్ కంపెనీలో ఒప్పందం చేసుకున్నాయని వీటిని వెంటనే ఒప్పందాలను రద్దు చేయాలని.వాటిలో భాగంగానే నేడు విద్యుత్ ఛార్జీలు పెరగడం స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నాలు జగడమేనని ప్రజలు వీటిని వ్యతిరేకించాలని లేనిపక్షంలో ప్రజలపై భారాల మీద భారాలుపడతాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదాని విద్యుత్ కుంభకోణాలనువెలికి తీయాలని.అవినీతిపాల్పడిన వారందరినీ కేంద్ర ప్రభుత్వంకఠినపు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందరూ నిర్వహిస్తూ వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపి నాయకులు నాగరాజు. దస్తగిరి. ఎల్లయ్య. రామరాజు పుల్లయ్య పాల్గొన్నారు.

## 10 తులాల బంగారు, 70 వేల నగదు, ఓ స్కూటీని ఎత్తుకెళ్లిన దొంగలు

**వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న పట్టణవాసులు**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్న పోలీసులు**



ఆత్మకూరు డిసెంబర్ 09 పల్లె వెలుగు ఆత్మకూరు పట్టణంలోని స్వరాజ్ నగర్ కాలనీ లో ఆదివారం రాత్రి దొంగలు పడ్డారు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్నటువంటి 10 తులాల బంగారు, 70 వేల నగదుతో సహా ఓ స్కూటీని దొంగలు ఎత్తుకొని వెళ్లారు. ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆదిలక్ష్మి ఆదివారం సెలవు దినం కావడంతో పని నిమిత్తం ఇంట్లో అందరూ ఇంటికి తాళం వేసి బెంగళూరు వెళ్లారు తిరిగి వచ్చి చూసుకునే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇళ్లను నిర్మించుకున్నప్పటికీ చిన్నపాటి ఖరీదైనటువంటి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ఇంటి యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సీసీ కెమెరాల ఉపయోగాలపై పలు మార్లు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇంటి యజమానులలో మార్పు రావడంలేదని ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ అన్నారు.

# నంద్యాల ఐఎంఏ వైద్యుల ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 . పల్లె వెలుగు** ):ఐఎంఏ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, స్థానిక కార్మెల్ చర్చి లో ఆదివారం రాత్రి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన,నిర్వాహక కమిటీ సభ్యులు వైద్యులు రాజశేఖర్ ,ఫ్రాంక్ మోహన్, కిషోర్, సచిన్ సుమంత్, రూఫస్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిన్న బాబు ముఖ్య వక్తగా ,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి .రవి క ృష?, పాస్టర్ పాల్ వీరాంజనేయులు అతిథులుగా హాజరయ్యారు.ఈ వేడుకలలో డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ కిషోర్ బ ృందం, కీబోర్డ్ పై కిరణ్ అందించిన సంగీత సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతులను అలరించాయి.డాక్టర్ చిన్నబాబు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ మనిషిని స ృష్టించిన దేవుడికి, మనిషికి మధ్య అనుసంధానం కొనసాగినప్పుడు మనిషి తన ధర్మాన్ని సక్రమ మార్గంలో పాటించే అవకాశం ఉంటుందన్నారు. పాల్ వీరాంజనేయులు క్రిస్మస్ పర్వదిన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి సంబరాలు,రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు.మీ శత్రువులను కూడా ప్రేమించండి,నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత క్షమాగుణాన్ని,ప్రేమ తత్వాన్ని జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ జఫరుల్లా ప్రసంగించారు.డాక్టర్ రాజశేఖర్



రచించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాన్ని ఆవిష్కరించారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలుప్రారంభించారు.అతిధులు,ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.ముఖ్య వక్త గా పాల్గొని సందేశం ఇచ్చిన డాక్టర్ చిన్న బాబును ఐఎంఏ నంద్యాల తరపున సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రాణి ప్రమీల,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ డాక్టర్ ఎస్తేర్ కిషోర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రూఫస్, డాక్టర్ నిస్సీ రూపస్,డాక్టర్ రేచల్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ వినోద్ ,డాక్టర్ ప్రతిభా గ్లోరీ, డాక్టర్ రాబర్ట్ కెనడి , కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలి



**ఆత్మకూరుడిసెంబర్ 9 పల్లె వెలుగు ,** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, ప్రసాద్, పెద్ద నాగరాజు, తిమయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు కు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరికీ అనునిత్యం సేవలందిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు పనికి తగ్గ వేతనం అమలు చేయాలన్నారు. విద్యుత్తు, నీటి సౌకర్యం కల్పిస్తూ ఎటువంటి అంతరాయం లేకుండా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. స్కిల్డ్ సెమిస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలన్నారు. టీఏ, డిఏ, రిస్క్ అలవెన్స్ చెల్లించాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్ పి ఎఫ్ చెలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు బాలరాజు, అశోక్, గొడుగు రాజు, జోషఫ్, చిన్న నాగరాజు, వసంత రాజు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జలాశయంలో 7.5 చేప పిల్లల విడుదల : ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు డిసెంబర్09 పల్లె వెలుగు**

వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ( తెలుగు గంగ జలాశయంలో) 7.5 ( 7 లక్షల 50 వేల) చేప పిల్లలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. సోమవారం ముందుగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీర, సారాతో గంగమ్మ తల్లికి హారతినిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు గంగ జలాశయంలో 20 లక్షల చేప పిల్లలను విడుదల చేయాలని అధికారులను చెప్పడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా నేడు 7.5 చేప పిల్లలో ( బొఛ్ే 1 లక్ష, ఎర్ర మోసు 3.25 లక్ష, తెల్ల మోసు 3.25 లక్ష ) విడుదల చేశామన్నారు. మరో 12 లక్షల చేప పిల్లలను వీలైనంత త్వరలో జలాశయంలోకి విడుదల చేయడానికి సిద్ధం చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం మత్సకారుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. అధికారులు ఆ పథకాలను మత్సకారుల ద ృష్టికి తీసుకువెళ్లి వారికి లబ్ధి చేకూరాలని అన్నారు. వలలు, చేపల వేటకు వెళ్లే బుట్టలు, ద్విచక్ర వాహనాలు పెన్షన్లు తదితర పథకాలను మత్స్యకారులు లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జేడీ రాఘవ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి మధు సుధన్ రెడ్డి , మత్స్య అభివ ృద్ధి అధికారులు పామన్న, భరత్ లాల్ నాయక్ , పంచాయతీ కార్యదర్శి సుంకన్న, వి ఆర్ ఓ చక్రి , వెలుగోడు మండల తెదేపా అధ్యక్షుడు అన్నారపు శేషి



రెడ్డి, మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, మాజీ ఎంపీపీ ఎల్లాల క ృషు?డు, మండల టిడిపి నాయకులు మండ్ల శంకర్ రెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఖలీల్లా ఖాన్ ,తెలుగు రమణ, కార్పెంటర్ బాషా, సరారేాజ్ ఖాన్, సయ్యద్ బాషా జనసేన నాయకులు శాలు భాష పాల్గొన్నారు.



## ఘనంగ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 09 . పల్లె వెలుగు** :అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు ఇండియా కూటమి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య పాల్గొన్నారు కార్యాలయంలో సోనియా గాంధీ పేరుతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మిఠాయిలు, చీరలు పంపిణీ చేయడం జరిగింది.సోనియాగాంధీ ఏఐసీసీ అధ్యక్షురాలు 78వ జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని గాంధీనగర్లో సీఎస్ఐ చర్చి యందు 15 మందికి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది నంద్యాల అధ్యక్షులు చింతలయ్య ఆఫీస్ నందు మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం కూడా కార్యక్రమం కూడా జరిగింది ప్రజలకు అందరికి స్వీట్లు పంచుకోవడం జరిగింది మరి ముఖ్యంగా అధ్యక్షులు చింతలయ్య మాట్లాడుతు భారత దేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి నెహ్రూ ఇందిరా గాంధీ ఆమె భర్త అయినటువంటి రాజీవ్ గాంధీ ఆమె కుమారుడు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నేడు భారతదేశ పార్లమెంటులో లోకసభ సభ్యులుగాను సోనియా గాంధీ రాజ్యసభలో సభ్యురాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.పార్లమెంట్లో నేడు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకతను దీటుగా ఎదురుకుంటూ భారతదేశం మనలను పొందిన వ్యక్తిగా గాంధీ కుటుంబంలో ఇందిరాగాంధీ కోడలు గాను భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలను ఏకం చేసి 2004, 2009 సంవత్సరా లలో భారతదేశపు ప్రధానమంత్రిగా ఆనాటి ఆర్థిక శాస్త్రవేత్త అయినటువంటి డాక్టర్ మన్మోహన్ సింగ్ రెండుసార్లు ప్రధానమంత్రిగా చేసిన ఘనత శ్రీమతి సోనియాగాంధీ దక్కింది నాడు భారతదేశాన్ని అగ్ర పదంలో నడిపించిన ఘనత కూడా సోనియా గాంధీ దక్కిందని అన్నరు.ఈ కార్యక్రమంలో నంద్యాల టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య బండి ఆత్మకూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం శ్రీశైలం నియోజకవర్గం కన్వీనర్ జజ్జరా రవిబాబు ,సలాం భాష సాలమ్మ కి చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది అహ్మద్ భాయ్ సలాం నంద్యాల ఇంచార్జి పుల్లయ్య వెంకటేశ్వర్లమ్మ నరసింహులు ఆర్టీసీ తిమ్మయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## మౌలానా ముస్తాక్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి మైనార్టీ నాయకులు



**పాములపాడు డిసెంబర్ 9 పల్లె వెలుగు** విజయవాడలోని, తుమ్మలపల్లి కాలక్షేత్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మౌలానా ముస్తాక్ అహ్మద్ కు టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండీ. బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్ లు పుష్పగుచ్చాలు, పూల బొకేలు చేతికిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు అబ్దుల్ హాఫిజ్ లు చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని, పేద ముస్లిం మైనార్టీలకు న్యాయం చేయాలని, ముస్లిం నిరుద్యోగ యువతీ, యువకులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మద్దూరు హాఫీసాబ్ సనావుల్లా, రుద్రవరం పన్నేగట్ల.హుస్సేన్ బాషా, తదితర ముస్లిం మైనార్టీ నాయకులు చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# 700 లీటర్లుబెల్లపు ఊట ధ్వంసం,

### సీఐ కిషోర్ కుమార్,



**ఆత్మకూరు డిసెంబర్ 9 పల్లె వెలుగు** ఆత్మకూరు పరిధిలో భవనాశవంక ప్రాంతంలో సోమవారంసారా స్థావరాలుపైదాడులు నిర్వహించారు,తయారుసిద్ధంగా ఉన్న700, లీటర్లబెల్లంఊటను నంద్యాలజిల్లాఎక్సైజ్.సూపరింటెండెంట్ రవికుమార్,అదేశాల మేరకుజిల్లాఅసిస్టెంట్ఎక్సైజ్.సూపరింటెండెంట్ ,.రాముడు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు,

ఈసందరరేగాఎక్సైజ్.సిఐ కిశోర్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసికేసునమోదుచేశామన్నారు, నాటు సారా తయారీ విక్రీయం రవాణా చట్టరీత్యా నేరమని జీవనోపాధికి సారాను కాకుండా సమాజంలో గౌరవంగా ఉండే వ ృత్తిని ఎంచుకోవాలన్నారు, సారా కుటుంబం అంటే ఆ గ్రామంలో సమాజంలో చిన్నచూపు చూస్తారని మీతో పాటు మీ పిల్లలు కుటుంబ సభ్యులు విపక్షకు గురవుతారని అన్నారు, అలాగే సారా త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమైన సంఘటనలు ఉన్నాయన్నారు, ప్రతి గ్రామానికి సారాలేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారా పై ఎలాంటి సమాచారం తెలిసిన,9440902585, 9177299067, 8328307774, నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు జగదీష్, వీరస్వామి, సిబ్బంది బాదుల్లా,క ృషు?డు,సత్యనారాయణ,రాజు,తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు,

## నాటుసారా స్వాధీనం

**ప్యాపిలి డిసెంబర్ 09 పల్లె వెలుగు**

నాటు సారాను అక్రమంగా రవాణ చేస్తున్నాడని సమాచారం రావడంతో ప్యాపిలి ఎస్ఐ మధుసూదన్ తన సిబ్బందితో కలిసి సోమవారం యన్ హెచ్ హైవేపై తనిఖీ నిర్వహించారు. సారా రవాణా చేస్తున్న రోళ్ల పాడు తండాకి చెందిన బోరం అంజి నాయక్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై 10 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా సారాతో పాటు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది




## నాటుసారా స్వాధీనం

**ప్యాపిలి డిసెంబర్ 09 పల్లె వెలుగు**
నాటు సారాను అక్రమంగా రవాణ చేస్తున్నాడని సమాచారం రావడంతో ప్యాపిలి ఎస్ఐ మధుసూదన్ తన సిబ్బందితో కలిసి సోమవారం యన్ హెచ్ హైవేపై తనిఖీ నిర్వహించారు. సారా రవాణా చేస్తున్న రోళ్ల పాడు తండాకి చెందిన బోరం అంజి నాయక్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై 10 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా సారాతో పాటు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.





## అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప చీఫ్ బ్యూరో, డిసెంబరు,9 పల్లె వెలుగు**

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని, అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని సభాభవనం సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జడ్పి సీఈవో ఓబులమ్మ, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, స్పెషల్ కలెక్టర్లు వెంకటపతి, శ్రీనివాసులు.. .లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.... అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని, అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగాపరిష్కరించాలన్నారు. జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ సుదూర ప్రాంతాల నుండి రెవెన్యూ, భూ ఆక్రమణలు, అసైన్డ్ భూ సమస్యలు, రేషన్ కార్డు, పెన్షన్

తదితరాలకు సంభందించి వచ్చిన అర్జీదారులను ఆప్యాయంగా పలకరించి, కుర్చీలో కూర్చోపెట్టి అర్జీని స్వీకరించి, నవ్వుతూ వారి సమస్యను తెలుసుకొని పారదర్శకంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే కొన్నింటిని అక్కడిక్కడే పరిష్కరించడం జరిగింది. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలాఅర్జీలనుపరిష్కరించాలన్నారుతొలుత జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో అర్జీదారుల కోసం ఏర్పాటు చేసినఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వారు రూ. 5.00 లకే అల్పాహారం (టిఫిన్) ఏర్పాటు చేయడం తో అర్జీదారులు అల్పాహారం (టిఫిన్) స్వీకరించారు.

సభాభవనంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో సుదూరప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల కోసం కేటగిరీ వారిగా అర్జీల నమోదు10 కౌంటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 7 కౌంటర్ల ద్వారా అర్జీలను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..లి

మైలవరం మండలంకు చెందిన పద్మావతి తన ఆధీనంలో ఉన్న భూమిలో సోలార్ ప్రాజెక్ట్ ఏపాటు కొరకు భూమిని ప్రభుత్వం వారు తీసుకోవడం జరిగిందని అందుకు నష్టపరిహారం ఇవ్వాలనిఅభ్యర్తించారు.అట్లూరు మండలం , కుంభగిరి గ్రామానికి చెందిన కె. శివ శంకర్ కుంభగిరి ఎస్సి కాలనీలోని ప్రైమరీ స్కూల్ ప్రహరీ గోడ మరియు ఫ్లోరింగ్ మంజూరు కొరకు విన్నవించారు. వెంపల్లి మండలం , బక్కన్నగారిపల్లి గ్రామానికి చెందిన గువ్వల మురళి సర్వే నెం. 49 లో 2 ఎకరాల భూమిని స్మశానవాటికకు ఇవ్వాలని అభ్యర్తించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది డిసెంబర్ 9 పల్లె వెలుగు**

మహానంది క్షేత్రంలో సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ముందుగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను వేదపండితులు,అర్చకులు పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రకారంలో మేళాతాళాల నడుమ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అనంతపురం సమీపంలో 65 లక్షల విలువచేసే గోవా మద్యం స్వాధీనం

**అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 9పల్లె వెలుగు**

అనంతపురం జిల్లా ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్ పోలీసు వారు 65 లక్షలు విలువ గల గోవా మద్యాన్ని రాప్తాడు సమీపంలో గల రైల్వే గేట్ దగ్గర ఫామ్ హౌస్ లో ఉండగా గుర్తించి సీజ్ చేశారు ఈ సందర్భంగా అందులో నలుగురు మద్యం తరలిస్తున్న వారిని కూడా పట్టుకున్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## విశాఖ పోర్టులో 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

**లివిశాఖపట్నం చీఫ్ బ్యూరో డిసెంబర్ పల్లె వెలుగు** ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉక్కుపాదం మోపామని రాష్ట్ర ఆహార మరియు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.సోమవారంనాడు ఆయన విశాఖ పోర్టును ఆకస్మిక తనిఖీచేశారు.బియ్యం స్మగ్లింగ్‌కు గేట్ వే గా వైజాగ్ పోర్ట్ మారిందని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మంత్రి మనోహర్ అకస్మిక తనిఖీల్లో అక్రమ రవాణా పెద్ద ఎత్తున బయటపడింది.

కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం ప్రత్యేక బృందాలు సీజ్ చేసినట్లు మంత్రి మీడియాతో మాట్లాడుతూ, తెలిపారు. కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను ఎంచుకున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. కాకినాడ పోర్టులో నిఘా పెంచడంతో విశాఖ పోర్టు నుండి గత రెండు నెలల కాలంలో 70వేల మెట్రిక్ టన్నుల బియ్యం తరలించినట్లు తెలిపారు. ఇటీవల అధికారుతో సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేశామన్నారు. పక్కా సమాచారం ఆధారంగానే తనిఖీలు చేపట్టాలని నిర?యించినట్లు తెలిపారు.

రెండు పోర్టుల్లో నిఘాను పెంచామని ఈ క్రమంలో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు.

అనకాపల్లిలో కూడా తనిఖీలు జరుపుతామన్నారు. రాబోయే రోజుల్లో రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు ఉక్కుపాదంతో ముందుకు వెళుతున్నామని అందులో భాగంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యం అక్రమాలను అరికడతామన్నారు. దాదాపుగా కోటి 48లక్షల కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి క్వాలిటీ ఆఫ్ రైస్ ప్రాక్ట్ ఆఫ్ ఇండియా పేరుతో ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని తద్వారా వేల కోట్లుసంపాదించుకుంటున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇతర దేశాలలో చాలామంది పేదలు ఈ బియ్యాన్ని తీసుకునే విధంగా అక్రమార్కులు తెగబడుతున్నారని చెప్పారు.

అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఐడీ ద్వారా సిట్‌ను ఫామ్ చేశారని తెలిపారు. విశాఖలో పట్టుబడ్డ బియ్యం అక్రమ రవాణాపై సిట్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

బియ్యం అక్రమ రవాణా సాగకుండా ప్రక్షాళన చేయడంలో అధికార యంత్రాంగం, మీడియాతో కలిసి పనిచేస్తామన్నారు. మన దేశం గురించి, భద్రత గురించి అందరం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు దాదాపు రూ.12,800 కోట్ల మేర ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్తితుల్లోనూ రేషన్ బియ్యం ఎగుమతి కాకుండా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారులి



## శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షులుగా గూండా రవికుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 9 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన గూండా రవికుమార్ శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సోమవారం జరిగిన వాసవి యువజన సంఘం సమావేశంలో గూండా రవికుమార్ ను యువజన సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గూండా రవి వాసవి యువజన సంఘం అధ్యక్షులుగా నాలుగవసారి ఎన్నికయ్యారు అందరికీ సుపరిచితుడు అందరివాడు అందుబాటులో ఉన్న రవి పిలిచిన వెంటనే పలికే వ్యక్తిగా మంచి పేరుసంపాదించుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు గుండా రవి మాట్లాడుతూ శ్రీ వాసవి మాత అనుగ్రహం దీవెనలతో అలాగే యువజన సంఘం నాయకులు కలిసికట్టుగా తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మరో మారు శ్రీ వాసవి మాత సేవ చేసే భాగ్యం కల్పించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమోన్మాది చేతిలోబలైన లహరి కుటుంబానికి న్యాయం చేయాలి:- ఏఐఎస్ఎఫ్ సిపిఐ




**నందికొట్కూరు డిసెంబర్ 9 పల్లె వెలుగు )** నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్ కాలనీకి చెందిన లహరి నంది కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న లహరిని ప్రేమోన్ మాది దుండగుడు వేకువజామున నాలుగు గంటలకు ఆమెపై పెట్రోల్ పోసి అంటించడం ద్వారా శరీరమంతా కాలిపోయి ప్రాణాలు కోల్పోవడం జరిగింది.వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామ నివాసి అయిన లహరి నందికొట్కూరుపట్టణంలోని అవ్వ తాత దగ్గర ఉండి విద్యాభ్యాసం కొనసాగిస్తుంది వెల్దుర్తి మండలానికి చెందిన రాఘవేంద్ర తనను ప్రేమించాలని వేధించేవాడు వాటిని అమ్మాయి తిరస్కరిస్తూ చదువులు కొనసాగిస్తూ ఉన్నది అదే క్రమంలో ఈరోజు దుండగుడు అమానుషంగా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించి చావుకు కారణం అయ్యాడు. ఈ సంఘటన కు నిరసనగా ఏఐఎస్ఎఫ్ ,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పటేల్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది

ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్, సిపిఐ తాలూకా నాయకులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని వారు అన్నారు సమాజంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా దుండగుడిని మూడు నెలల లోపల ప్రత్యేక న్యాయ విచారణ చేపట్టి దుండగుని కఠినంగా శిక్షించాలన్నారు.అదేవిధంగా ఆ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని మరియు కుటుంబంలో తల్లి కి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీనిపైన సమగ్రమైన దర్యాప్తు చేయించి దుండగుడిని వెంటనే శిక్షించాలని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రఘురాం మూర్తి, రమేష్ బాబు,శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, దినేష్ ,వినోదు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## స్వామివారికి బంగారు నామం సమర్పణ



**శ్రీశైలం డిసెంబర్ 9 పల్లె వెలుగు** ) ( 09.12.2024) శ్రీ భ్రూబ మల్లికార్జున స్వామి వారికి శ్రీ జూరాల అనికేత్ సాయి, గద్వాల వారు శ్రీ స్వామివారికి 68 గ్రాముల బరువుగల బంగారు త్రిపుండ్రాల ప్రతిమను (అడ్డనామాల ప్రతిమను) సమర్పించారు. వీటిని పరిపాలనా కార్యాలయములో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావుకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సమర్పకులకు సంబంధిత రశీదు, శ్రీస్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయబడ్డాయి.

## తిమ్మాపురం గ్రామంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**మహానంది డిసెంబర్ 9 పల్లె వెలుగు** – మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఆలయం ఆవరణలో అయ్యప్ప మండపాన్ని వివిధ రకాల పుష్పాలతోసర్వాంగ సుందరంగా అలంకరించి స్వామివారి ఉత్సవ మూర్తిని మండపంలో కొలువుదీర్చారు.గురుస్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం,హారతి పూజలు,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో

అధిక సంఖ్యలో అయ్యప్ప దీక్షాపరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Sub Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)APPin.code:518501 Cell No: 9849499960 9059696959